# సమర్పణ

## 440 స్వసమర్పణము

రా –యదుకులకాంభోజి తా–త్రిపుట

[1]తనువు నా దిదిగో గై – కొనుమీ యో ప్రభువా నీ – పనికిc బ్రతిష్ఠించుమీ= దినములు క్షణములు – దీసికొని యవి నీదు – [2]వినతిన్ బ్రవహింపc జే – యను శక్తి నీయుమీ ॥తనువు॥

1. ఘనమైన నీ ప్రేమ – కారణంబున నీకై – పనిచేయc జేతు లివిగో = యనయంబు నీ విషయ – మై సొగసుగాc జురుకు – దనముతో c బరుగెత్త – వినయ పాదము లివిగో ॥తనువు॥
2. స్వర మిదిగో కొనుమీ – వరరాజ నిను గూర్చి– నిరతమ్ము పాడనిమ్ము = మరియు పెదవు లివిగో – మహనీయమైన నీ – పరిశుద్ధ వార్తతో c – బరి పూర్ణముగ నింపు ॥తనువు॥
3. వెండి [3]పసిcడి యివిగో – [4]వీస మైనను నాకై – యుండవలె నని కోరను = నిండైన నీ యిష్ట – నియమంబు చొప్పున – మెండుగ వాడc బరి – మితియౌ జ్ఞానం బిదిగో ॥తనువు॥
4. నా యిష్ట మిదిగో యిది – నీ యిషముగc జేయ – నా యిష్ట మిcకc గాదది = నా యిచ్చు యున్నట్టి – నా హృదయ మిదిగో – నీ – కే యియ్యది రాజ –కీయ సింహాసనమౌ ॥తనువు॥
5. ఉన్న నా ప్రేమ నీ – సన్నిధానమున నే – నెన్నcడు ధార వోయన్ = నన్ను నీ వానిగ – నాథా గైకొను మపుడు – చెన్నుగ నీ వశమై – స్థిర ముగ నుండెదc ॥తనువు॥

–ముంగమూరి దేవదాసు

## 441 సమర్పణము

రా –సౌరాష్ట్ర తా–అట

నావన్ని యంగీకరించుమీ – దేవా – నన్నెపుడు నీవు కరుణించుమీ = నావన్ని కృపచేత – నీ వలన నొందిన – భావంబునను నేను – బహు ధైర్య మొందెద ॥నావన్ని॥

[1]శరీరము. [2]మహిమను. [3]బంగారము. [4]కొంచెమైనను.



1. నీకు నా ప్రాణము – నిజముగా నర్పించి = నీకు మీcదుcగట్టి – నీ కొరకు నిల్చెద ॥నావన్ని॥
2. సత్యంబు నీ ప్రేమ – చక్కcగా మదిc బూని= నిత్యంcఉc గరముల – నీ సేవc జేసెద ॥నావన్ని॥
3. నీ సేవ జరిగెడు – నీయాలయమునకు = నాసచే నడిపించు – మరల నా పదములు ॥నావన్ని॥
4. పెదవులతో నేను – బెంపుగ నీ వార్తc = గదలక ప్రకటింపc – గలి గించు దృఢ భక్తి ॥నావన్ని॥
5. నా వెండి కనకంబు – నా తండ్రి గైకొనుమీ = యావంతయైనను – నాశింప మదిలోన ॥నావన్ని॥
6. నీవు నా కొసcగిన – నిర్మల బుద్ధిచే = సేవc జేయcగ నిమ్ము – స్థిర భక్తితో నీకు ॥నావన్ని॥
7. చిత్తము నీ కృపా – యత్తంబు గావించి = మత్తిల్లకుండcగ – మార్గంబుc దెలుపుము ॥నావన్ని॥
8. హృదయంబు నీ కిత్తు – సదనంబుగావించి = పదిలంబుగా దానిc – బట్టి కాపాడుము ॥నావన్ని॥

–పులిపాక జగన్నాథము

## 442 సమర్పణ గీతము

రా – యమునాకళ్యాణి (చాయ : నన్ను దిద్దుము) తా–త్రిపుట

జీవితాంతము వరకు నీకే – సేవ సల్పుదునంటిని = నీవు నాతో నుండి

ధైర్యము – నిచ్చి నడుపుము రక్షకా ॥జీవితా॥

1. ఎన్ని యాటంకంబులున్నను – ఎన్ని భయములు కల్గిన = అన్ని పోవును నీవు నాకడ – నున్న నిజమిది రక్షకా ॥జీవితా॥
2. అన్ని వేళల నీవు చెంతనె – యున్న యను భవమీయవె = తిన్నగా నీ మార్గమందున – పూనినడచెద రక్షకా ॥జీవితా॥
3. నేత్రములు మిరుమిట్లు గొలిపెడి – చిత్రదృశ్యములున్నను = శత్రువగు సాతాను గెల్వను చాలు నీ కృప రక్షకా ॥జీవితా॥